# సాక్షి విశాఖ సిటీ

సోమవారం । 28 । మార్చి । 2022

# ఆరేళ్ల తర్వాత ఆత్మీయుల చెంతకు...

- కుటుంబ సభ్యుల వద్దకు చేర్చిన ఏయూటీడీ సిబ్బంది

అల్లిపురం (విశాఖ దక్షిణ): ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా ఆరేళ్ల తర్వాత కుటుంబ సభ్యుల చెంతకు చేరుకున్నారు ఇద్దరు మహిళలు. ఏమైపోయారో అనుకున్న వారు కనిపించడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే... పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, పశ్చిమ మిథునాపూర్ జిల్లా, డంగల్సా గ్రామానికి చెందిన నీలిమ గుర్రై (40), ఒడిశా రాష్ట్రం, బొలంగీర్ జిల్లా, టిట్లాఘర్ మండలం, ది సువాగ్‌పూర్ గ్రామానికి చెందిన జ్యోత్స్న (38) 2017లో నగరంలోని రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో మతిస్థిమితం లేకుండా తిరుగుతూ ఉండేవారు. వారిని గుర్తించిన ఏయూటీడీ కార్యదర్శి ప్రగడ వాసు టీఎస్ఆర్ కాంప్లెక్స్‌లో గల నిరాశ్రయ వసతి గృహానికి తరలించారు. అనంతరం వారిని చినవాల్తేరులోని మానసిక వైద్యశాలలో చేర్పించి చికిత్స అందజేశారు. గత ఐదేళ్లలో వారికి చికిత్స అందించడంతో గతం గుర్తుకొచ్చింది. వారి పేర్లు, కుటుంబ సభ్యుల వివరాలు ఏయుటీడీ సిబ్బందికి తెలియజేయడంతో మనోబంధు కార్యక్రమంలో భాగంగా పూణేకు చెందిన శ్రద్ధ ఫౌండేషన్ ప్రతినిధి రామకృష్ణరాజు ద్వారా వారి వివరాలు తెలియజేశారు. వారి కుటుంబాలను గుర్తించి సొంత గ్రామాలకు తీసుకెళ్లి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆరేళ్ల కిందటి నుంచి కనిపించకుండా పోయిన వారు ఒక్కసారిగా ప్రత్యక్షమవడంతో కుటుంబ సభ్యులతోపాటు గ్రామస్థులు ఆనందం, హర్షం వ్యక్తం చేశారు. ఇంతకాలం



కుటుంబ సభ్యులతో ఆనందం వ్యక్తం చేస్తున్న నీలిమ గుర్రై (పత్రాలు పట్టుకున్న మహిళ)

వారిని ఆదరించి, వైద్యం అందించి తమ ఇంటికి చేర్చడంలో సహాయపడిన ఏయూటీడీ సంస్థ కార్యదర్శి ప్రగడ



కుటుంబ సభ్యులను చేరుకోవడంతో ఆనందం వ్యక్తం చేస్తున్న ఒడిశాకు చెందిన జ్యోత్స్న (పత్రాలు పట్టుకున్న మహిళ)

వాసు, శ్రద్ధ ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.